# తిరుపతి-తిమ్మప్ప

## (తిరుమలేశుని వాస్తవ చరిత్ర)




కన్నడ మూలం :

విద్యాలంకార డా॥ యస్.కె. రామచంద్రరావు గారు

తెలుగు అనువాదం :

గుత్తి (జోళదరాశి) చంద్రశేఖర రెడ్డి

# TIRUPATI THIMMAPPA

Kannada Original
**Vidyalankara S.K. Ramchandra Rao**

Telugu Translation
**Gutti (Joladarasi) Chandrasekhara Reddy**

© Gutti Chandrasekhara Reddy

*First Edition* : November, 2012

*Copies* : 1000

*Price* : ₹ 250/-

*Publication No.* : 04

*Published by* :
**Arts & Letters**
C/o. Hyderabad Study Circle
1-2-365/25/C, Indira Park Cross Roads
Domalguda, Hyderabad-500 029
Ph : 040-27635654

*Copies available at:*
Arts & Letters (9492922764)
Visalaandhra (040-24602946)
Navodaya (040-24652387)
Navayuga (040-24754688)
Telugu Book Shop (040-65347374)

*Printed at:*
**Kala Jyothi Process Pvt. Ltd.,**
1-1-60/5, R.T.C. Cross Roads,
Musheerabad, Hyderabad - 500 020.
Ph : 040-27645536.

# అనుక్రమణిక


| | | |
|---|---|---|
| ఒకటి | కొండ-దేవుడు-వేంగడమూ | 1 |
| రెండు | ఆళ్వారులు దర్శించిన వేంగడము | 12 |
| మూడు | గుడి రూపొందిన విధానం | 26 |
| నాలుగు | రామానుజులు చేపట్టిన పని | 40 |
| అయిదు | చరిత్రలోకి ఒక లోచూపు | 54 |
| ఆరు | సాళువల అభ్యుదయంలో ఆలయ వైభవం | 74 |
| ఏడు | తాళ్ళపాక వారి సేవ | 92 |
| ఎనిమిది | కృష్ణదేవరాయల కైంకర్యం | 105 |
| తొమ్మిది | అచ్యుతరాయల అత్యుత్సాహం, రసికత | 129 |
| పది | దేవుని పల్లకి దాసీపాలు | 140 |
| పదకొండు | కాసుల కాశపడే దేవుడు | 157 |
| పన్నెండు | ఇప్పుడున్న గుడి | 177 |
| పదమూడు | గర్భగుడిలో ఉండే విగ్రహాలు | 199 |
| పదునాల్గు | గుడిలో జరిగే పూజ | 220 |
| పదునైదు | నిత్యార్చన | 229 |
| పదుహారు | నేపథ్యం గురించి కొన్ని కథలు | 248 |
| ఆళ్వారుల ముత్యాల పలుకులు - మనవి / విన్నపం | | 257 |
| ఆళ్వారులు | | 259 |

# ఒకటి

# కొండ-దేవుడు-వేంగడమూ

## పర్వతప్రాణి

కొండకు ఒక ప్రాణముంది. అందులో ఒక దైవం వెలసి వుంది అనే నమ్మకం చాలా పాతది. మనుష్యుడు భూమిమీద బ్రతకడం ప్రారంభించినప్పటినుండీ పెరుగుతూనే వచ్చిన భావన ఇది. మనదేశంలోనే కాదు. అన్నిచోట్లా వీటి గురుతులను చూడవచ్చును. కొండలు దైవస్థానాలని లేదా దేవతా స్వరూపాలనీ తెలిసి పూజించే పద్ధతి అన్ని సంస్కృతుల మొదటి పొరలలో కనిపిస్తుంది. కొన్ని దేశాల్లో నేటికీ ఇది అలాగే మిగిలివుంది.

కొరియా, పర్షియ, చీనా, జపాన్, మెక్సికో మొదలైన దేశాల్లోనూ ఇది నేటికీ ఏదో రూపంలో వాడుకలో వుంది. సెమిటిక్ ప్రజలు కొండలను వ్యక్తులుగానే ఎంచి ఒక్కొక్క కొండకూ ఒక్కొక్క దేవత పేరును కలుపుతారు. కెల్టిక్ ప్రజల ప్రొవినినస్ అనే దేవత ఉనికి పెనైన్ ఆల్ప్స్ అనే కొండయే. పర్షియాదేశపు పురాతనులు తమ ఆల్బూర్జ్ కొండయే ప్రపంచంలో మొట్టమొదట రూపొందిన కొండ అని నమ్ముతారు. సూర్యుడూ, తారకలూ ఈ కొండచుట్టూనే తిరుగుతారనీ, బ్రతుక్కు తోడుపడే వెలుగు ఈ కొండలోంచే బయటికి వచ్చి, తరువాత ఇక్కడనే మాయమైనదని వారి నమ్మిక. తొలుత అంటే ప్రవక్త మహమ్మద్ పైగంబరుల ఉపదేశం వేళ్ళూనుకొనేవరకు ఈ కొండపై మూర్తులుంచి పూజించేవారు. గ్రీక్ ప్రజల దేవరాజు జ్యూస్ వుండేది ఒలంపస్ కొండ మీదనే. జపనీయుల కమి దేవతా సమూహంలో కొండలూ చేరివున్నాయి. టిబెటన్లలోనయితే ఈ కొండల గుట్టల పూజలు అనూచానంగా అలవాటుగా వుంది.

మనదేశంలో చరిత్ర పొడవునా కొండల ప్రభావం విస్తారంగా వుండి పెరుగుతూ వచ్చింది. హిమాలయాల గొప్పతనాన్ని మన సాహిత్యధర్మం, సంస్కృతీ అన్నీ తమలో భాగంగా మలచు కొన్నాయి కదా! శివుని నెలవైన కైలాసమూ, విష్ణువు నెలవైన బదరీ, జగజ్జనని యైన గంగానదీ ఉద్భవస్థానమూ, యమునోత్రీ అన్నీ అక్కడున్నవే కదా? హిమాలయాలు మాత్రమే కాదు, వింధ్య, సహ్యా, మలయ, మందర, మహోబల, అహోబల, సింహాచల కుటచాద్రి, శ్రీశైలం, మంగళగిరి మొదలైన వందలాది కొండలు మనకు పవిత్ర క్షేత్రాలు. పురాణాల్లో సప్తకులా చలాల ప్రసక్తి

వుంది. వింధ్య, రైవతక, సహ్య, కుమార, మలయ, శ్రీ, పారియాత్ర, పూర్వాద్రి, పశ్చిమాద్రుల్లో అనేక పర్వతాలు పవిత్ర మూర్తులుగా వాసికెక్కినవే. ఆదివాసులు ఇంచు మించు అందరూ పర్వతపూజారులే. ముండులు, కోలలు, సవరులు, సంతాలురు, కోయలు, కొరవలు, మిహిలురు, నాగులు మొదలైన వీరందరూ సంస్కృతిపరంగా చాలవరకు కొండలతో సంబంధమున్నవారే. బయలులో అంటే సమతలంలో వున్న దేవుళ్ళకీ కొండల నేపథ్యం జతకావడం తెలిసిందే.

కొండలకు దక్కిన ఈ గౌరవం సహజమైనదే! కొండను చూడగానే ఏర్పడే భావనల్లో భయం, విస్మయం, భక్తీ ప్రధానమైనవి. పెద్దదిగా, ఎత్తుగా నిలిచిన భీమాకారపు కొండ, భూతాల్లా వ్యాపించి వున్న బండలు, ఆకాశము నంటే శిఖరాలు, మబ్బుల్ని నిలిపి వేసి వానలు కురిపించే సాహసం, పైన ముసురు కొన్న మంచు, అన్ని దిక్కులా దట్టంగా వ్యాపించిన విపినం, ఒక మితీ మేర లేకుండా పెరిగిపోయే మ్రానులూ, మ్రాకులు, భయంలేకుండా సంచరించే క్రూరమృగాలు, కొండ ఒడిలోంచీ వెలువడే విచిత్రశబ్దం, ఎక్కడో వెలువడి, అక్కడక్కడ దుముకులతో ప్రవహించి వచ్చే ఝురుల మ్రోత, సయ్యని వీచే పెనుగాలుల ఆర్భాటం- ఇవన్నీ మనలో భీతినేగాక కుతూహలాన్నీ రేకెత్తిస్తాయి. కొండలగుట్టను ఛేదించగల మొనగాడెవరు? దాని నుండి ఏర్పడే సంఘర్షణను అణచి వేసే సామర్థ్యం మనుష్యులకుందా? పాశ్చాత్యుల్లో పెద్ద కొండను చూడగానే దానిని గెలవాలనే పంతం పుట్టుకొస్తుందట. కొండల వునికి పెనుగులాటకు పిలుపే అన్నది వారి కల్పనలట.  మనకా కాంక్షలేదు. ఆ ఊహ కూడారాదు. మన మనోధర్మమే వేరుగా వుంటుంది. కొండ నెక్కినంత మాత్రాన దానిని గెలిచినట్లనుకోవాలా? ఇక్కడ గెలుపనే మాటకు తావులేదు. మనం కొండల్ని భక్తితో చూస్తాం. కొండ అంటే అది దేవుని సాన్నిధ్యం! దేవతల అద్భుత, అపూర్వ విచిత్ర లీలలకు ప్రతీక. అందులో మనం గమనించేది ప్రకృతి సౌందర్యాన్ని, ధర్మం నెలవును, మనుష్యుల (ఆలోనలు) భావనలు స్వచ్ఛతను సంతరించుకోవటం.

వేదాల్లోనే కొండల మేల్మినీ, స్థైర్యాన్నీ, లోకోపకారి ప్రవృత్తినీ తెలిపే మంత్రాలున్నాయి. వేదాలకు పూర్వమే కొండలను ఆరాధించే పద్ధతి అమలులో వుందనడానికి ఆధారాలున్నాయి. వ్యక్తంగా లేని దైవానికి వ్యక్తాకారాన్ని ఇచ్చే ప్రతిమలు వెలువడక పూర్వం దేవతల వ్యక్తావ్యక్త రూపాలుగా కొండలు, నదులు, మానులు మొదలైనవి పూజింపబడటం సహజం. సింధూ నాగరికతల అవశేషాలూ, వైదిక వాఙ్మయంలోని తొలి పొరలు దీన్ని సూచిస్తాయి. వృక్ష పూజకూ, పర్వత పూజకూ అతి దగ్గరి సంబంధం. స్థావర వర్గానికే రెండూ చేరినా 'జంగమం' యొక్క కల్పనయే ఆరాధనకు మూలం. "అహం వృక్షస్య రేరివ; కీర్తిః పృష్ఠం గిరేరివ" అని వైదిక ఋషి తన గెలుపును ప్రకటించినపుడు వృక్షాల కొండల నడుమని నెయ్యం అర్థమౌతుంది. వృక్షమే దైవం, గిరియే దాని నెలవనీ నమ్మిక వేదమంత్రాల్లోనూ, జానపదసాహిత్యంలోనూ, ఆదివాసి జనుల ఆచారవ్యవహారాల్లోనూ గమనించవచ్చును.

## మూడు

# గుడి రూపొందిన విధానం

### వేటగాళ్ళ దేవుడు

కొండ మీద చాలకాలం దాకా గుడి లేదన్న విషయం తొలి ఆళ్వారుల పాటల్లోనూ, పురాణ కథల్లోనూ స్పష్టంగా వున్నది. అదెప్పుడు ఏర్పడిందో ఖచ్చితంగా నిర్ణయించడం కష్టం. ఎలా అన్న విషయం కూడ అస్పష్టమే. భవిష్య, వరాహ, బ్రహ్మ, స్కాంద మొదలైన పురాణాల్లో స్థానం పొందివున్న వేంకటాచల మహాత్మ్యాల్లోనూ, వేంకటాచల ఇతిహాసమాల అనే గ్రంథంలోనూ, తిరుమలై ఒళగుఅనే తమిళ కృతిలోనూ అంతంత వివరాలు మాత్రమే లభ్యమవుతాయి. అయితే ఇవన్నీ ఇటీవలి ప్రబంధాలు. కథలూ, కల్పనలూ, యథార్థాంశాన్ని తొక్కి నిలుస్తున్నాయి. కథలకూ మూలం వుండాలి కదా! కల్పనకు ఒక ఆధారమైనా ఉండాలి కదా! మూలాన్నీ, ఆధారాన్నీ బయటకు లాగితే యథార్థాంశము గురించి పైచూపు అయినా సాధ్యం అయ్యేను. అయితే మూలాధారాలు కూడా కల్పనలనే అనుసరించవలసి వస్తుంది.

పైన ఉదహరించిన గ్రంథాల్లో కొండమీద మూర్తి ఉండటాన్ని మొదట గుర్తించిన వాడు రంగదాసు అనే భాగవతుడైన శూద్రభక్తుడని చెప్పబడింది. ఇతనికి తోడుగా ఉన్నది గోపీనాథుడనే వైఖానస బ్రాహ్మణుడనీ వివరంగా ఉంది. గోపీనాథుడు చోళమండలం వాడు. కృష్ణభక్తుడు. అతనికొకసారి ఓ కల వచ్చిందట! కలియుగంలో వేంగడము దేవుడే దేవుడని. సరే అతను వేంగడము కొండకు పయనమయ్యాడు. కొండ మొదటికి చేరినప్పుడు అతనికి రంగదాసుతో పరిచయం కలిగింది. రంగదాసు అప్పటికే కొండమీది దేవుణ్ణి చూచి ఉన్నాడు. ఇప్పుడు మరోసారి గోపీనాథునితో కొండనెక్కి దేవుణ్ణి చేరుకొన్నాడు. మూర్తి మోకాళ్ళవరకూ ఒక పుట్టలో పూడుకుపోయి ఉండినది. ఇద్దరూ చేరి మూర్తిని వెలికి తీశారు. కృతయుగంలో శంభుడనే రాజు చేయించిన ఈ మూర్తిలో దేవుడు తానుగా శక్తిని నింపి దాన్ని దివ్యమంగళ విగ్రహంగా మలచాడట. కలియుగంలో సగానికి సగం అది మట్టిలో కూరుకు పోయివుంది. గోపీనాథుడు రంగదాసు దాన్ని బయటకు తీసిన తరువాత గోపీనాథుడు వైఖానసుడై ఉండటం వల్ల ఆ విగ్రహార్చనకని అక్కడే నిలచి పోయాడు. రంగదాసు కూడా పూజకు సాయం చేయడానికని తానూ అక్కడే ఉండిపోయాడు. గోపీనాథ దీక్షితుడు భారద్వాజ గోత్రుడు. తరువాత అతనికి

పూజలో సాయపడేందుకు కౌశిక గోత్రం వాడైన శ్రీనివాస దీక్షితులనబడే మరో వైఖానస అర్చకుడు జతకలిసాడు. వీరి వంశము వారే నేటికీ గుడిలో పూజలు చేస్తున్నారని చెబుతారు. నాటినుంచి అవిచ్ఛిన్నంగా సాగివచ్చిన అర్చక పరంపర ఈ గుడి యొక్క విశిష్టత.

తరువాత ప్రకరణంలో కథ గోపీనాథుణ్ణి జారవిడిచి రంగదాసును పైకెత్తుకుంటుంది. రంగదాసు మరణించి తొండమాన్ చక్రవర్తిగా పుట్టాడట. రంగదాసుగా దేవుడికి పుష్పకైంకర్యాన్ని చేపట్టిన అతడు తొండమానుడుగా జన్మమెత్తి దేవునికి గుడిగోపురాలు, మండపం, విమానాల్ని నిర్మింపచేస్తాడు. విడిగా అడవిలో దాగివున్న దేవునికి రాజాశ్రయాన్ని ఈ కథ కల్పిస్తుంది. ఈ ప్రభువు చంద్రవంశీయుడని అక్కడికి చేరువనున్న నారాయణవరం (నారాయణ వనం) పాలించేవాడని వివరాలున్నాయి. ఇతడొకసారి కొండమీద అడవిలో వేటకొచ్చినప్పుడు ఓ పంచెవన్నెల చిలుకొకటి అతని మనుసునాకట్టుకోగా, దాన్ని వెంబడిస్తూ శ్యామకవనాన్ని దూరినప్పుడు అక్కడ వేటగాళ్ళ నాయకుడు వసువనేవాడు, రాజును పుష్కరిణీతీరాన్ని చేరుకొని అక్కడే వాసమున్న పంచరంగుల చిలుకను చూపించాడట అన్నది కథ. అయితే రాజును ఆకర్షించింది పంచరంగుల చిలుక కాదు, అక్కడనే ఉన్న వేంగడనాథుని విగ్రహం. మోకాళ్ళదాకా పుట్టలో కూరుకుపోయి వున్న ఈ మూర్తిని చూడగానే అతనికి పూర్వజన్మ జ్ఞాపకానికి వచ్చి దేవునికి గుడి కట్టించాలని నిశ్చయిస్తాడు. దేవుడున్న స్థలం చుట్టూ ఉన్న అడవిని నరికివేసి చదును చేసి ఒక గుడిని కట్టించాడు. వేటగాళ్ళు పూజిస్తున్న ఈ దేవుడికి నిత్యార్చనలు జరిగేలా ఏర్పాటు చేశాడు. సంవత్సరానికోసారి ఉత్సవం (పురట్టాశి బ్రహ్మోత్సవం) జరిగేలా చేశాడు.

తొండమానుడు తొండమండలం రాజు. భవిష్య పురాణం ప్రకారం సువీరుడనే రాజు కుమారుడు సుధర్ముడు. ఇతనికిద్దరు కుమారులు. తొండమానుడు, ఆకాశరాజు. వరాహపురాణం ప్రకారం మిత్రవర్మ అనే తొండమండలం రాజు పాండ్య రాజకుమారి మనోరమను పెండ్లాడి ఆకాశరాజును కొడుకుగా పొందుతాడు. ఆకాశరాజు భార్య ధారిణీ దేవి. వీరికి వసుధాముడనే కొడుకు, పద్మావతి అనే కూతురు. పద్మావతిని తొండమాన్ చక్రవర్తి పెళ్ళాడుతాడు. ఆకాశరాజు పుత్రకామేష్టి యాగానికి పూనుకొని పసిడి నాగలితో భూమిని దున్నుతుంటే పసిడి తామరపువ్వులో పండుకొని బంగారంలా మెరుస్తున్న ఒక చిన్ని పాపను భూమిలోంచి లభించిన దాన్ని కూతురుగా స్వీకరిస్తాడు. అంటే ఆకాశరాజుకు పద్మావతీ దేవి భూజాత, జనకునికి సీతలా. వాడుకలో ఉన్న కథ ప్రకారం లక్ష్మీదేవి అవతారమైన పద్మావతి చేపట్టేది విష్ణువు అర్చనావతారమైన వేంకటేశ్వరుణ్ణి. వీరి పెళ్ళి జరిగింది ఈ నాటి మంగాపురంలోని వేంకటేశ్వరుని గుడి ఉన్న స్థలంలోనే అని ప్రతీతి. ఇది ఇలా ఉంచితే తొండమానునికీ, ఆకాశరాజుకూ గల సంబంధం విచిత్రమైనది. దీని వెనుక ఉన్నది తొండమండలం విశేషం.

తొండమండలమనేది ఓ ప్రాంతం. దానికి నారాయణవనం(రం.) రాజధాని. చిత్తూరు జిల్లాలో కార్వేటి నగరానికి చేరి ఇప్పుడూ నారాయణవనం ఉంది. అరుణానది తీరం వద్ద,

## అయిదు

# చరిత్రలోకి ఒక లోచూపు

### చీలుదోవల నుండి రహదారికి

వేంగడము దేవుణ్ణీ, గుడిని గురించి భక్తులకోసం సిద్ధమైన కథలున్నాయి. పురాణాల్లో మహాత్మ్యాన్ని తెలిపే ప్రకరణాలున్నాయి. వీటిలో కొన్ని అంతో ఇంతో చరిత్రతో ముడిపడివుంటవి. అయితే కల్పన అపారంగా పెరిగి దాని వ్యాప్తి బరువూ అధికమైనపుడు సత్యమనే సంగతి మసకేస్తుంది. ఆయాకాలాలలో కల్పనలతీరు మార్పుచెందుతూ వచ్చి అందులోని విషయం చాలవరకు సంధిగ్ధాలకు అవకాశమేర్పడుతుంది. వేంగడం విషయంలో ఇది చరిత్రే అనిపించే వ్రాతలేవీ ఆది నుండి వేళ్లానుకొని రానేలేదు. అందుకు కారణం లేకపోలేదు. ఎందుకంటే అదేమీ రాజకీయ కుతంత్రాల కేంద్రంగా వున్నదికాదు. అక్కడ రాజరికాలు తలయెత్తలేదు. కనీసం వ్యాపారానికో పరిశ్రమలకో కేంద్రమూకాదు. ఇదొక క్షేత్రం ముఖ్యంగా. భక్తులకూ భావుకులకూ హితమనిపించే స్థానం. వేలాది ఏళ్ళుగా దీని ఘనత ఇదే! అందువల్ల భక్తుల భావనలకు పుటంపెట్టి వారిలో శ్రద్ధాభక్తులు నెలకొనే కల్పనలు విపరీతంగా వెలిశాయంటే ఆశ్చర్య మేముంది? ఈ తావుయొక్క జానపద మూలం చాల లోతుగా వుంది. కొందరు రాజులూ, అధికారులూ, ఈ కొండకు నడచివచ్చారన్నది నిజం. వారి సమర్పణలవల్ల గుడి పెరగడమూ నిజం. అయితే ఈ కొండను కొలుచుకొన్నవారు సామాన్యప్రజలు. ఈ గుడి ఈనాడు ప్రపంచంలోనే అన్నిటికంటే ఎక్కువ సంపద్భరిత ధర్మసంస్థల్లో ఒకటిగా వుంది. ఈ సిరుల్లో సంపదలో పాలక ప్రభువుల కానుకల పాలు లేశమాత్రమేనని చెప్పాలి. వేలాది సంవత్సరాలుగా భక్తులు, యాత్రికులు, ఆర్తులు, అర్చకులు, వెలయాండ్లు, వ్యాపారులు, చిన్న చిన్న అధికారులు...ఇలా సామాన్యులైన జనులు అంతింతగా ఇచ్చిన కానుకలే అన్నీ చేరి ఇంత సంపద పెరిగింది. వారి ఆదరం, ఔదార్యం, ఆసక్తీ గుడి ఘనతకూ మూలాధారం. ఇలా వుండగా రాజుల అధికారపు హెచ్చుతగ్గులను అనుసరించిన చరిత్ర ఈ ఆలయ కథల నెలా చూపుతుంది?

అయినా చారిత్రక రహదారిలో ఈ గుడిఘనతలు వ్యాపించిన చీలుదార్లు కొన్ని, శతాబ్దాలుగా కలిసిపోయాయి. కొన్ని రాజవంశాలు ఈ గుడిని పెంచడానికి శ్రమించాయి.

అందువల్లనే చరిత్ర యొక్క ఓర చూపు కొంత ఇటువైపు వాలింది. ఇది గుడి పెరుగుదలను గుర్తించటానికి వీలు కల్పిస్తుంది. ప్రసిద్ధులైన కొందరు రాజులూ, అధికారులూ, ఇతరమాన్యులూ ఈ దేవుడి కైంకర్యాన్ని స్వీకరించి వాటి జ్ఞాపకాలను రాళ్లమీద చెక్కించి మిగిల్చారు. ఈ గుడికి సంబంధించిన శాసనాలు వందలాదిగా వున్నాయి. వీటిలో బాగా పాతది క్రీ.శ. 790 నాటిది. విజయాదిత్యుడనే బాణవంశపురాజు జన్మించిన విషయం తెలిపే ఈ శాసనం, విడిగా నిలబెట్టినది, గుడి చెంత దొరికింది. వివరాలు అరిగిపోయాయి. ఇది ఇంకా గుడి లేనప్పటి శాసనం. తరువాత మనకు లభించిన శాసనం క్రీ.శ. 829 నాటిది. అయితే ఇది లభించింది కొండక్రింది తిరుచ్చానూరులో. వేంగడము దేవుని ప్రతినిధి అనబడే మూర్తిని ఈ గ్రామంలోని తిరువిళంకోయిల్‌లో నెలకొల్పిన విషయం తెలిపే ఈ శాసనం వల్ల మనకు కొండమీది దేవుడిని తిరుచ్చానూరుకు ప్రతినిధి రూపంలో తెచ్చిన కాలమొకటుండేదని తెలుస్తుంది.

ఆ తరువాతి శాసనం క్రీ.శ. 956 నాటిది. పల్లవుల (కాలంనాటి) రాణి సామవై వేయించినది. కొండ ఘనత కొండ క్రింది ఊరుల నుండి కొండమీదికి మరలి రావడం గురించిన కథ తెలిపేది. ఈ నడుమన 945 నాటి శాసనమొకటి (మొదటి పరాంతకుని కాలానిది) కొండ మీదిగుడిలో నందాదీపాన్ని వెలిగజేసే ఏర్పాటును గూర్చి తెలిపేది. దీని అర్థం ఒక నందాదీపం వెలిగేంతటి చిన్నగుడి ఒకటక్కడ వుండి వుండాలి అప్పటికే. సామవై మణవాళప్పెరుమాళను వెండిమూర్తిని శిల్పీకరించి, దానిని గుడి ఎదురుగా తిరువిళంకోయిలలో వుంచినట్లు ఆ శాసనం తెలుపుతుంది. తిరువిళంకోయిల మంటపమే అయివున్నా, గుడి బాగోగులు గమనించే ఏ పాటి చిన్నదైనా ఒక వ్యవస్థ ప్రారంభమై వుండాలి. ఇలా గుడి సౌభాగ్యం నూటయాభై ఏళ్ళలో పెంపొందుతున్న సూచన అగుపడుతుంది. భక్తులను వెదుక్కొంటూ కొండమీద నుంచి క్రిందికి దిగి ఊరినడుమకు వచ్చిన వేంగడం దేవుణ్ణి భక్తులు మళ్ళీ పైకి తెచ్చి అక్కడనే తాముకూడ నివసించే ప్రయత్నం ప్రారంభించారు.

## యాదవ రాయుళ్లు

ఈ కాలానికి అక్కడ దొరతనం చేస్తున్నవారు యాదవరాయుళ్లైన రాజులు. వీరు మొదట్లో పల్లవ రాజులకూ ఆ మీదట చోళ చక్రవర్తులకూ విధేయులుగా, సామంతులై పాలించే వారు. వారి పాలనకు లోబడియున్న తొండమండలంలో చిత్తూరు నెల్లూరు జిల్లాల కొన్ని భాగాలు చేరివుండేవి. వేంగడముకొండ, ఇరుగుపొరుగున ఊళ్ళ చుట్టూరా గల ప్రదేశమంతా తొండమండలంలో చేరివున్నవే. దీని రాజధాని గోదావరీ నదీతీరం పైనున్న వేంగి. వీరు చంద్ర వంశీయులు, చాళుక్యులతో దగ్గరి సంబంధం కలిగి వున్న వాళ్ళు. యాదవ రాయుళ్ళ ఆసక్తివల్లనే వేంగడము గుడి కీర్తి వ్యాపకమైనది. వారి ఆసక్తిలో తొలుత చోళులూ, తరువాత వారి నోడించి పాలన చేబట్టిన పాండ్యులూ పాలు పంచుకొన్నారు.

# ఏడు

# తాళ్ళపాక వారి సేవ

సాళువ నరసింహుడు కొండమీద చేసిన అనేక మంచి పనుల్లో తాళ్ళపాక కవులను కొండకు పిలిపించుకొన్నది ఒకటి. ఆ ఇంటితనానికి (కుటుంబానికి) చెందిన కవులు నాలుగు తరాల వరకు కొండ గుడికి అనేక దానధర్మాలు నడపి వుండటమే గాక, ఆ దేవునిపై అందమైన మరియు విపులమైన సాహిత్యాన్ని సృష్టించారు. గుడినిర్వాహకపు గొడవలలో తలదూర్చక తమ పాటికి తాము దేవునికి సంకీర్తనల సేవ సమర్పించుకొంటూ జీవితాన్ని గడపిన వారు వారందరూ! అందులో మొదటివాడైన అన్నమాచార్యులు సాళువ నరసింహుని విశ్వాసంపొంది ఆదరింప బడినవాడు. కందాడె రామానుజ అయ్యన్, నిర్వాకం వెలగబెడుతున్న సమయంలో అక్కడే వున్నవారు. అయినా ఏ శాసనంలోనూ వారి ప్రసక్తి రాలేదు. అనగా వారి కైంకర్యం అంత నిరాడంబరంగా గుట్టుగా నడచినందన్నమాట. గుడితో వారి చెలిమికి క్రీ.శ. 1432 సుమారు ప్రారంభమై వారి మునిమనుమడు తిరువేంగళప్ప వరకూ ఇంచుమించు 1554 వరకూ అనగా నూట ఇరవై ఏళ్ళకు పైగా కొనసాగింది.

వేంగడనాథుని చెవులకు ఆళ్వారుల ప్రబంధాలు సోకకమునుపే అన్నమాచార్యుల కీర్తనలు చెవులపడినాయి. ప్రబంధాలకు గుడిలో అనువు దొరకక పూర్వమే ఈయన కీర్తనలకు ఆదరం లభించింది, ఆశ్రయం దొరికింది. గుడి మొదటి ఆవరణంలో ఇపుడు గర్భగుడిని లోగొనిన కట్టడానికి అంటుకొన్నట్లుగానే తిరుమహామణిమంటపంలోనుండే కొప్పరానికి (హుండికి) ఎదురుగా సంకీర్తన భండారమని పిలువబడే గది ఒకటి ఉంది. దీని తాళ్ళపాకం అర అనీ, తాళ్ళపాక వారి కొట్టు అనీ జనులు పిలుస్తున్నారు. కారణం సంకీర్తన భండారంలో తాళ్ళపాక కవుల కీర్తనలన్నీ కాపాడుకొంటూ రావడం. సుమారు రెండు వేల రాగిపలకలపై ఈ కవుల కృతులను చెక్కించి ఇక్కడ జాగ్రత్త పరచబడ్డాయి. రాగిరేకులపైని ఈ వ్రాతలు అన్నమాచార్యుల కుమారుని నేతృత్వంలో సిద్ధమయ్యాయని మనకు తెలియవస్తుంది. సంకీర్తన భండారం సుమారు క్రీ.శ. 1452కు ఏర్పడింది. దేవుని ప్రక్కనే తాళ్ళపాక వారి కృతులుంచడం అప్పట్నుంచీ మొదలయ్యింది. వీరిదే ఇలాంటి సంకీర్తనలు చెక్కిన రాగిరేకులు అహోబిలం నరసింహ స్వామి గుడిలో భద్రపరచబడి వున్నాయి. ఆ సంకీర్తనలలోనూ వేంకటనాథుని అంకితమే వున్నది.

తాళ్లపాక గ్రామం ఇప్పటి కడపజిల్లా రాజంపేటకు చేరినది. ఆ కుటుంబంలో మొదటి వారుగా మనం గమనించే అన్నమాచార్యులు ఇక్కడే పుట్టారు. ఆయనపుట్టింది క్రీ.శ. 1408 అని నిర్ణయించారు. తలిదండ్రులు లక్కమాంబ, నారాయణ సూరి అనేవారు. వారి మాతృభాష తెలుగు. స్మార్తబ్రహ్మణ వంగడాలలో ఒకటైన నందవరీక (నందవైదిక?) మనే వంగడం వీరిది. తమ వంశాన్ని నందవర వంశం, నందపురి వంశం అని వారే పిలుచుకొన్నారు. అన్నమాచార్యుల్ని అన్నమయ్య, అన్నయార్య, అన్నమయ్యంగారు అని కూడ పిలువడం వాడుకలో వుంది. స్మార్తబ్రహ్మణులై వుండి అయ్యంగారుగా అయినది వారు శ్రీవైష్ణవ మతం జీయరుచే దీక్ష పొందిన పిదపనే. అన్నమాచార్యులు తమ పదునారవ ప్రాయంలో తాళ్ళపాకను వదిలి తిరుపతికి వచ్చి అక్కడ వేదాంత దేశిక సంప్రదాయపు ఒక జీయర్ గారితో సమాశ్రయణ సంస్కారాన్ని పొందినారనీ, తరువాత అహోబిలం వెళ్ళి అక్కడ ఆదివణ్ శఠగోప స్వాములవద్ద (1437-1516) శ్రీవైష్ణవ సిద్ధాంతాన్ని అభ్యసించారన్న వివరాలున్నాయి (అన్నమయ్య 1437 నాటికి అంటే శఠగోపయతి పుట్టే నాటికి సుమారు ముప్పై ఏళ్ళ వయస్కుడు. పదహారవ ఏడే తిరుపతి చేరిన అన్నమయ్య శ్రీవైష్ణవ సిద్ధాంతాన్ని అభ్యసించడానికి కనీసం ముప్పై ఏళ్లపైగా ఆగాడనడం అంత ఉచితంగా లేదు). ఇలా ఆయనా, ఆయన కుటుంబమూ శ్రీవైష్ణవధర్మం వైపు వాలి నట్టయ్యింది. తరవాత తిరుమల మీదికి వచ్చి, నివసించినది సాళువ నరసింహుని పిలుపు మేరకని శాసనవృత్తాంతం వుంది. వారిని సాళువ నరసింహుడూ, ప్రజలూ తుంబురుడు - నారదుల వారి అవతారమనే తలపోశారట (శ్రీవిష్ణు చేతి నందక ఖడ్గమే అన్నమయ్యగా పుట్టారని మరో కథనమూ ఉంది).

## కొండ దేవుని సేవ

అన్నమాచార్యులు తన పదహారవ ఏటనే సంకీర్తనలు వ్రాయడం ఆరంభించారు. ఆ సమయంలో ఉన్నట్లుండి వారికి తిరువేంగడనాథుని దర్శనమై వారి తనువులో భక్తి బుగ్గపుట్టి కీర్తనలుగా ప్రవహించ సాగినవట. ఈ వివరాలన్నీ వారే తమ ఆధ్యాత్మ సంకీర్తనములు అనే కృతి అవతరణికలో చెప్పుకొచ్చారు. శక వర్షం 1346 (అంటే క్రీ.శ. 1424) క్రోధి నామ సంవత్సరములో వారి కీర్తనలారంభమై శకవర్షం 1425 (అనగా క్రీ.శ.1503) లో ముగిసినట్లు తెలియవస్తోంది - దుందిభి నామ సంవత్సరం ఫాల్గుణ శుద్ధ ద్వాదశినాడు (ఫిబ్రవరి 23న) ముగిసిందని తాత్పర్యం. అంటే ఎనభై ఏళ్ళు ఎడమివ్వకుండా సదా వేంకట నాథుణ్ణి తను కీర్తన సేవతో రంజింపచేశారు. అంటే మరణించేనాటికి ఆయన వయసు సుమారు 96 (తొంభైయారు) ఏళ్ళన్నమాట. ఆయన కొండ మీద వుండటం ప్రారంభించినప్పటినుండి ప్రతిరోజూ తెల్లవారు జామున స్వామి పుష్కరిణిలో స్నానము చేసి, గుడ్డలారే లోపల కీర్తనలు రచించి గుడికి వచ్చి దేవుని ముందు ఆ కీర్తలను పాడి సమర్పించటం వారి పద్ధతిగా నడిచింది. ఇలా వారి గళం నుండి వెలువడిన కీర్తనల సంఖ్య 32000 అట.

## తొమ్మిది

# అచ్యుతరాయల అత్యుత్సాహం, రసికత

### గుడికి కానుకలు

రాజరికపు బంధనాల్లో విరసాలు తప్పవు. సందేహాలు వేధించక మానవు. కృష్ణదేవరాయలవారు తన ఉత్తరాధికారిని గురించిన ఆలోచన చేసినపుడు సవతి తమ్ముడు అచ్యుతరాయల్ని చంద్రగిరి రాజమందిరంలో ఇంచుమించు చెరలో పది పదిహేను సంవత్సరాలపాటు వుంచవలసి వచ్చింది. అయితే ఎన్నో ఆశలు పెంచుకున్న తన కుమారుడు తిరుమలరాయలు ఆరేళ్ళ లేతప్రాయంలో అకాల మృత్యువుపాలైనప్పుడు అచ్యుతదేవరాయల్ని చెరవిడిపించి తన ఉత్తరాధికారిగా ప్రకటించి, అతడు రాజ్య నిర్వహణలో పాలుపంచుకొనేట్లు చేశాడు. ఇలా నాలుగైదేండ్లు గడిచిన తరువాత అచ్యుతరాయనికి పట్టాభిషేక విధినీ నెరవేర్చాడు. ఇది జరిగినది క్రీ.శ. 1529లో. మరుసటేడాదే రాయలవారు దివంగతులు కాగా అచ్యుతరాయలు స్వయంగా సామ్రాజ్య పాలననారంభించాడు.

అచ్యుతరాయలకు పట్టాభిషేకం జరిగింది మొత్తం మూడుసార్లు. మూడూ సుమారుగా ఒక నెలలోనే జరిగాయి. 1529 అక్టోబర్, నవంబర్ నెలల మధ్యలో తొలి పట్టాభిషేకం కొండమీది గుడిలోనే జరిగింది. గర్భగుడిలోని దేవుని చేతిలోని శంఖపు తీర్థంతోనే ఈ పట్టాభిషేకం జరిగినట్లు చెప్పబడింది. కాళహస్తీశ్వరుని సన్నిధిలో రెండోమారు పట్టాభిషిక్తుడయ్యాడు. ఈ రెండూ కృష్ణరాయలకు అత్యంత ప్రీతిపాత్రమయిన ఆలయాలు. ఇక్కడ అచ్యుతరాయనికి పట్టాభిషేకం వేదోక్తవిధులతో జరగాలని కృష్ణరాయలకు కోర్కె ఉండటంలో అశ్చర్యంలేదు. మూడవసారి మాత్రం రాజధాని విజయనగరంలో సార్వజనిక సమారంభంగా వైభవంగా నడిచింది.

కృష్ణరాయలకి వలెనే అచ్యుతరాయలుకూడ కొండగుడికి ఉదారంగా దానాలు చేశాడు. అక్కడి దేవుణ్ణి విలువైన ఆభరణాలతో అలంకరించాడు. అయితే కృష్ణరాయలకి లాగా వేంగడనాథునికి మాత్రం భక్తి కనబరిచినవాడు కాదు. వేంగడనాథునికి చతురస్రపు అంచు (చట్రం)లా నెలవూనుతున్న శ్రీవైష్ణవధర్మంపై ఇతనికి విశేషమైన ఆదరాభిమానాలున్నాయి. ఇతడు చంద్రగిరిలో చెరలో వుండగా రాచరికపు గొడవలు లేక తిరుపతి ఆచార్య పురుషులలో

జీయర్లతో చెలిమి పెంచుకున్నాడు. మాటిమాటికి తిరుపతికి వస్తూ అక్కడి ఉత్సవాలలో పాల్గొనేవాడు. అతడూ అతని భార్య వరదాజి అమ్మలు కూడా సాంప్రదాయకంగా వైష్ణవదీక్ష పొందియుంటారన్న సూచనలు వున్నాయి. అందువలన అచ్యుతరాయలు పాలన మొదలయ్యాక తిరుపతి ప్రసిద్ధి మరింతగా వ్యాపించింది. అక్కడివారు కొండపైని గుడిమీద సాధించుకొంటున్న పట్టు మరింత బలంగా తయారయింది.

## చక్రతీర్థం

అచ్యుతరాయలకు పట్టం కట్టుకోకమునుపే అక్కడి కొండ తుప్పల్లో తిరుపతికి ప్రక్కనే వున్న జలపాతం, కొలను కలిసివున్న ఆళ్వార్ తీర్థంమీద మనసుపోయింది. రామానుజుల కాలానికి మునుపు ఇది కపిల తీర్థం. అక్కడి దేవుడు శైవాభిమాని కపిలేశ్వరుడు. రామానుజులు తిరుపతిలో గోవిందరాజస్వామి సన్నిధినేర్పరచిన పిమ్మట, ఇప్పుడా గుడికి చేరువనున్న గోవిందరాజ పుష్కరిణి ఇంకా రూపొందలేదు. దేవతల తీర్థ – వారి మొదలైన విధులకు కపిల తీర్థాన్నే వారు వాడుకోవలసి వచ్చింది. అయితే రామానుజులు దానికి శ్రీవైష్ణవ సంస్కారాన్ని చేయించారు. అక్కడ సుదర్శనము సన్నిధిని వ్యవస్థచేసి కొలనుకు చక్రతీర్థం అనే పేరు పెట్టారు. సుదర్శన చక్రాన్ని తమిళంలో తిరువళి ఆళ్వార్ అని పిలుస్తారు. కాబట్టి ఈ కొలను కాల క్రమేణా ఆళ్వార్ తీర్థమని ప్రసిద్ధికి వచ్చింది. గోవిందరాజుల ఉత్సవమూర్తి మాటిమాటికీ ఇక్కడికి మజ్జనార్థం వేంచేసేవాడు. ఈ కోనేరును గుడి ఘనతకు తగినట్లు ఊర్జితమొనరించడానికి ఎవరూ ఆసక్తి చూపలేదు. అచ్యుతరాయలు ఈ పనిని చేపట్టాడు. అతను గద్దెనెక్కిన మరుసటి ఏటికి ఈపని ముగిసింది.

శ్రీ వీరప్రతాప శ్రీ వీర అచ్యుతరాయమహారాయలు తిరువేంగళనాథ దేవుని దివ్య తీర్థమైన తిరుపతి చక్రతీర్థం --- తమకు చతుర్విధ పురుషార్థ సిద్ధి కలుగు మర్యాదను పునఃప్రతిష్ఠ చేయించి, శిలలో సోపాన పంక్తి చేయించి --- సంధ్యావందన మంటపము కట్టించి --- అంటూంది 1531నాటి శాసనపాఠం. ఇదే శాసనం యొక్క తమిళ ప్రతిలో కోనేటిని ఆళ్వార్ తీర్థమనే పిలిచారు (తిరువేంగడముడైయాన్ దివ్యతీర్థమాల తిరుపతియిల్ ఆళ్వార్తీర్థత్తై). ఈ పేరు చాలమట్టుకు శ్రీవైష్ణవుల్లో బాగా వాడుకలో వుండివుండవచ్చును. అయితే అప్పటివరకూ ఏ శాసనమూ దాన్నలా (ఆళ్వార్ తీర్థంగా) పిలువలేదు. పైగా దీనికి తిరువేంగళనాథుని దివ్యతీర్థమనే ఊహకూడ మునుపు లేదు. కొండమీద నిలుచున్న దేవునికీ కొండ క్రిందనున్న ఈ కోనేటికీ సంబంధాన్ని కల్పించే ఉత్సాహంలోని నేపథ్యం ఏమంటే అది తిరుమలకూ తిరుపతికి ఎక్కువ సంబంధాన్ని అంటగట్టాలన్న ఆతృత. ఈ ఆతృత, ఉత్సాహం సాళువ నరసింహుని కాలం నుండీ ఉన్నదే! కందాడె అయ్యంగారులూ, జీయర్లూ, ఆచార్య పురుషులు వానిపై ప్రభావం జరపిన అధికారులూ ఈ తమ కోర్కెను తీర్చుకొనేందుకు ఎంతో

# పదకొండు

# కాసుల కాశపడే దేవుడు

## బొక్కసం వట్టిపోయినపుడు

కన్నడ భూభాగంలో హరిదాసులు దృశ్యమానమయ్యే వేళకు కొండమీది దేవునికి డబ్బాశ ఎక్కువ అన్న అపఖ్యాతి జనుల్లో బాగానే వ్యాపించి వుంది. గుడిలో "కానుకలు వచ్చే చందా"న్ని కాంచిన పురందర దాసులు (జననం 1484) –

**కాసులు తప్పినపట్టి, వడ్డికాసులు వదలక మూటగట్టి**
**దాసుడన్నా విడదుగట్టి మాపచ్చిబియ్యం తిమ్మప్ప శెట్టి**

అంటూ విమర్శించారు. దేవుని ధనాసక్తి క్షేత్రమాహాత్మ్యంలో భాగంగా వుండేది. గుడి అధికారులందరి గమనం అంతా కొప్పెర (హుండీ) పైననే. క్షేత్రమాహాత్మ్యం దీన్ని సమర్థిస్తుండగా జనుల దృష్టిలో అదేమంతా భారంగా తోచలేదు. విజయదాసు అనే మరో కన్నడ హరిదాసుగారు (1687–1755) –

**కడగని బియ్యము తినెడి చిలుముతట్టల భుజించెడి**
**సేరుతో డబ్బులను కొలుచుకొనెడి**
**సొమ్ములేదని ఎవరైనా బొంకితో**
**ఇమ్ముగ నెల్ల లాగుకొను దొంగ దొరకు...**
**జయమంగళం, నిత్య శుభమంగళం** అంటూ పాడినారు.

కొప్పెరల సొమ్మును సేరులతో కొలవడం మాత్రమే కాక దాసుగారు గుడిలో వున్న మురికినీ గమనించారు. అధికారుల కళ్ళన్నీ కొప్పెరలపైనే వున్నప్పుడు నైవేద్యానికి బియ్యాన్ని కడిగి వాడాలనే మనసు ఎవరికుంటుంది? తళియల చిలుమును తిక్కి పోగొట్టి వాడాలన్న ఆదర మెవరికుంటుంది? సొమ్ములాశ పెరిగిందన్నది నిజమే! అదలా వుండనీయండి. దేవుడికి డబ్బాశ అనే పుకారు ప్రారంభమైంది ఎలాగ?

దేవుని పేరుతో, సేవల పేరుతో ఇప్పుడు ప్రతిగుడిలోనూ దోచుకొనేందుకు జనసమ్మతి వుంది. గుడిలో జరుపదగిన సేవల కైంకర్యాల జాబితా దేవునికంటే ప్రస్ఫుటంగా లేచి కనిపించే

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Tirupati+Timmappa**

* * *